# నవ వసంతం

## వారణాసి రామకృష్ణ

పార్వతమ్మగారు ఆశ్చర్యచకితురాలై నిలబడి ఉన్నారు. కళ్ళు విప్పార్చి చూస్తుండిపోయారు.

ఆమె ఒక స్త్రీ! ఆమెలాగా ఎందరో స్త్రీలు అలా నిలబడి ఉన్నారు. ఒక గంట నుంచో, ఒక రోజూ కాదు. దాదాపు సంవత్సరాలుగా, తరతరాలుగా నిలబడి ఉన్నారు. ఆమెలాగే నలుగుతున్నారు. అనుక్షణం మనసు క్షోభతో రగిలిపోతూంటే నిర్ఘాంతపోతూ జీవితాన్ని చూస్తున్నారు. రాజీపడి బ్రతుకు వెళ్లదీస్తున్నారు.

ఆమె ముద్దుల మనవరాలు సరళ.

ఆ రోజు ఉదయం-

"సరళా! సరళా!" కిచెన్‌లో కాఫీ కలుపుతున్న సరళ వరండాలోంచి భర్త పెట్టిన కేక విని "వస్తున్నానండీ" కాఫీ తీసుకెళ్లి ఇచ్చింది.

కాఫీ తాగేసి అతను గూట్లోంచి పాలిష్ డబ్బా, బ్రష్ తీసి ఆగిపోయాడు.

"ఏమైంది? పాలిష్ అయిపోయిందా?" సరళ అడిగింది.

"ఊఁ" అంటూ సుధీర్ చిన్నగా మూలిగి "పాలిష్ అయిపోయింది, కొత్త డబ్బా తెచ్చుకోండని కాస్త నాకు చెప్పచ్చుకదా" విసుగ్గా అన్నాడు.

సరళ ఆశ్చర్యంగా చూసి "నేనా? మీ పాలిష్ అయిపోయిందని నాకేం తెలుసు?" చిన్నగా అన్నది.

"అట్లా ప్రతీదీ తెలుసుకోకపోతే జీవితాంతం ఏదీ తెలీదు. నీకేం ఉద్యోగం సద్యోగం లేదుగా. తీరుబాటుగా ఇంట్లో వున్నప్పుడు కాస్త ఇట్లాంటివి గమనిస్తే తెలుస్తాయి" మరింత చిరాగ్గా చెప్పి షూ వేసుకుని బ్రష్ చేత్తో పట్టుకుని దగ్గరగావచ్చి "అయినా ఒక పని చేస్తే పోలా?" వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు.

సరళ అర్థం కానట్టు చూసింది.

అతను బ్రష్‌ని ఆమె చేతిమీద రాస్తూ "ఇట్లా పది మాట్లు బ్రష్‌ని నీ ఒంటికేసి రుద్దితే నీ ఒంటి నల్లరంగంతా దీనికంటుతుంది. దాంతో షూ పాలిష్ ఎంచక్కా చేసుకోవచ్చు" నవ్వుతూ అనేసి బ్రష్‌ని గూట్లో విసిరేసి చక్కాపోయాడు.

సరళకి ముళ్ళుకమ్చీతో హృదయం మీద కొ యింది. అతను అన్న మాటలకి హృదయం బరు అలాగే అక్కడే చాలాసేపు నిలబడిపోయింది.

సుధీర్‌కి పెద్దగా చదువు అబ్బలేదు. ఇంట యెట్ తరువాత జులాయిగా తిరుగుతుంటే దూ బంధువు అయిన సరళ తండ్రి చేరదీసాడు. చేస్తున్న వ్యాపారంలో పని కల్పించాడు. కొన తరువాత సుధీర్‌కి సరళని పెళ్లి చేసుకుంటే బ టుందన్న ఆలోచన వచ్చింది. ఇన్‌డైరెక్ట్‌గా తన ప్రాయాన్ని సరళ తండ్రికి చెబితే ఆయన స షంగా ఒప్పుకుని పెళ్లి చేసాడు. జీతం పెంచడమే వ్యాపారంలో వాటా ఏర్పాటు చేసాడు. ఉన్న ఊ ఓ ఇల్లు కొనిపెట్టాడు. ఇద్దరూ అక్కడే సంసా ప్రారంభించారు.

పెళ్లయి మూడునెలలు కూడా అవలేదు. పెళ్ల మొదటి రోజునుండి ఏదో ఒకటి వ్యంగ్యంగా పొడుస్తూన్నాడు. ఉన్నంతసేపూ బాగానే వుంట నవ్వుతూ మాట్లాడతాడు. సరదాలు, సరస చేస్తాడు. అయితే ఉన్నట్టుండి మాటల కొరడా ర పించి వెళ్లిపోతాడు.

పెళ్లయిన కొత్తలో సిన్మా చూసొచ్చిన రాత్రి స ఆమెతో "నువ్వా హీరో రోజాలా నవ్వడం నేర్చుకో సర అన్నాడు.

ఆమె తెల్లబోయి చూసింది.


"అవును సరళా. రోజా న తుంటే అద్భుతంగా వుంది. భ నేనసలు తప్పుచేశాను" అనా తల అడ్డంగా ఆడిస్తూ.

ఆమె విస్తుపోతూ చూడగానే

"అదేనే ముద్దుమొహ చక్కగా రోజాలా నవ్వే ఏ అ యినో చేసుకోకుండా తొందర నిన్ను చేసుకున్నాను" అం నవ్వి అటు తిరిగి పడుకున్నాడు తరువాత మరోసారి సరళ కున్న చీరవంక చీదరగా చూ "ఇదెప్పుడు కొనుకున్నావు?" గాడు.

"మొన్న మా అమ్మ వచ్చి ప్పుడు తీసుకొచ్చింది" స రంగా చెప్పింది.

"మీ అమ్మకి అస్సలు టేస్టులే తెచ్చే చీరేదో కాస్త మంచిది త చ్చుగా. ఛీ...ఛీ..." ఈసడింపు అనేసి "అయినా నీ తెలివి యింది? పక్కింట్లో ఉంటునా విజయ... ఆవిడ్ని చూడు. భలే చీరలు కడుతుంది. అసలావిడ కడితే ఎంత పొందిగ్గా వుంటుంది మురిసి ముక్కలవుతూ సు



## ధైర్యం

''మొన్న నా పెళ్లాన్ని కోపం వచ్చి చితక్కొట్టేశా?'' స్నేహితునితో ...ో వైన్ తాగుతూ చెప్పాడు వెంకట్.
...బ్బో! అంత ధైర్యం ఎలా వచ్చిందిరా నీకు?''
...్యపోతూ అడిగాడు స్నేహితుడు.
...లలో కూడా ధైర్యం ఉండదేమిటి?''

## నమ్మకండి

...మనం కలకాలం కాపురం చేయాలి. మగవాడి... ఆడదానికైనా శీలం ముఖ్యం. భార్యాభర్తలన్నాక ...పై ఒకరికి నమ్మకముండాలి'' అన్నాడు సారధి ...నం రాత్రి భార్యతో.
...ందుకు చెబుతున్నారు ఈ విషయాలన్నీ? రమే... నా తిరుగుళ్ళ గురించి ఎవరైనా చెప్పారా! ఆ... లేం నమ్మకండి'' అన్నది భార్య.

## టోపి

...అమ్మా! ఈవిడ పేరు రాణి. ప్రేమించి పెళ్లా...ం. మీకు చెప్పనందుకు సారీ!'' అన్నాడు ...కు.
...నమస్తే అత్తగారు'' అంది కోడలు.
...రామ్మా రా. అంత ఆస్తి వుంది, ఇంత ఆస్తి వుంది ...వీళ్ళ నాన్న నాకు టోపీ వేసినట్లు వీడూ నీకు ...వేశాడన్నమాట'' అంది ఆమె కోడలితో.

## ఆత్మవిశ్వాసం

...రమేశ్! మీ తరగతిలో అందరికన్నా తెలివైన ...ర్థి ఎవరు?'' ప్రశ్నించాడు ప్రక్కింటి బాపినీడు.
...నేనే'' అన్నాడు రమేశ్.
...అదేమిటి? మొన్న రమ్య అన్నావే?''
...ప్రతి మనిషికి ఆత్మవిశ్వాసం ఉండాలని మీరేగా ...ంది.''

- కలవకుంట్ల గురునాథపిళ్ళై (మదనపల్లె)

చెబుతుంటే సరళ భూమిలోకి కుంగిపోతున్నట్లు అనిపించింది.

సరళ తండ్రికి ఈ సంగతులేవీ తెలీదు. అల్లుడండే సదభిప్రాయం, గౌరవం. సుధీర్ రోజూ వ్యాపార పనుల నిమిత్తం ఎక్కడెక్కడో తిరుగుతూ భార్యతో మాట్లాడడం కుదరడంలేదని కూతురి ఇంట్లో ఫోన్ పెట్టించాడు. సుధీర్‌కి సెల్‌ఫోన్ కొనిచ్చాడు.

ఒకరోజు సుధీర్ ఫోన్‌చేసి "సరళా ఏం చేస్తున్నావ్?" అడిగాడు.

"ఇప్పుడే మీ బట్టలు ఉతికి ఆరేసాను. ఇక స్నానం చేసి వంట చేయాలి. లంచ్‌కి ఇంటికి వస్తారా? లేక ఆఫీసుకే క్యారియర్ పంపనా?" సంతోషంగా అడిగింది.

"నువ్వేమీ అట్లాంటి పన్లు చేయవద్దుగానీ నీకు షీలాదేవి తెలుసా?"

"షీలాదేవా? ఎవరు మా డాడీ ఆఫీసులో స్టెనోనా?"

"ఆ...ఆవిడే. ఆవిడ డబుల్ ఎమ్మే చేసిందన్న సంగతి ఇప్పుడే తెలిసింది. సరళా నువ్వూ ఆవిడలా డబుల్ ఎమ్మే చేయకూడదూ?" భర్త ఫోనులో అంటుంటే సరళ అమాంతం కళ్ళు తిరిగి "ఏమిటీ నేనా? డబుల్ ఎమ్మేనా?" ఆశ్చర్యంగా అంది.

"అవును. నువ్వే. ఎంటలా ఆశ్చర్యపోతూ చెబుతున్నావు? అసలు ఇంట్లో బట్టలు ఉతుక్కుంటూ, వంట చేసుకుంటూ ఎన్నాళ్లింకా పాతకాలం పాపాయమ్మలా ఉండిపోతావ్? చక్కగా ఎమ్మేలు చేసేసి నువ్వు కూడా ఆఫీసులో చేరితో బావుంటుంది."

అతనలా అంటుంటే ఏం చెప్పాలో అర్థంకాక సరళ మౌనం వహించింది.

"ఏమిటి మాట్లాడవు? అవున్లే. నీ మొహానికి చదువొక్కటే తక్కువ. అది మనకి అబ్బేది కాదులే. అంతా నా ఖర్మ" ఫోన్ బటన్ విసురుగా నొక్కాడు.

• • •

అదే రోజు రాత్రి సుధీర్ ఇంటికొచ్చేసరికి సరళ పుస్తకాలకి అట్టలేస్తోంది.

"ఏంటీ పుస్తకాలన్నీ?" సుధీర్ ఆశ్చర్యంగా అడిగాడు.

సరళ నవ్వుతూ "నావే. సగంలో ఆపేసిన బియ్యే పుస్తకాలు" అన్నది.

"అంటే? కొంపదీసి నువ్విప్పుడు బియ్యే చదువుతావా?"

"అదేంటండీ? ఫోన్‌లో మీరేగా చెప్పారు. పట్టుదలగా చదువుదామని అటకమీదున్న పుస్తకాలన్నీ దింపాను" ఆమె అంటుంటే సుధీర్ పగలబడి నవ్వి-

"సరళా! నేనేదో ఉబుసుపోక ఫోన్‌లో చెబితే తగుదునమ్మా అని చేసేస్తావా? భలేదానివే" కొట్టిపారేసాడు.

ఆమె మాత్రం సీరియస్‌గానే "నేను ప్రైవేట్‌గానైనా బియ్యే చదువుతాను. ఎమ్మే పూర్తి చేస్తాను" అన్నది.

"ఏడిశావు. నాకు వండి వార్చి సరిగ్గా నన్ను చూసుకుంటే చాలు" కరుకుగా అన్నాడు.

"అదేమిటండీ మీరు చెప్పిందగ్గర్నుంచీ నాకు పట్టుదల వచ్చి ఉత్సాహంగా ఉంటేనూ?"

"చాల్చాలు సరళా! నీ ఉత్సాహాన్ని సంసారం చక్కదిద్దడానికి ఉపయోగించు. అయినా సరళా నువ్విప్పుడు ఆ బియ్యే కనుక పూర్తి చేస్తే నా సంగతేంటి? నేనేమో ఇంటర్మీడియెట్. నువ్వేమో అప్పుడు గ్రాడ్యుయేట్. అమ్మో!"

సుధీర్ అంటుంటే సరళ తెల్లబోయి చూస్తుండగానే ఆమెని దగ్గరకి లాక్కుని గడ్డంతో రుద్దుతూ మొగుడి కంటే పెళ్లానికి ఎక్కువ చదువు ఉండకూడదు తెలుసా?" చెప్పాడు. అతని గుబురు గడ్డం మొహానికి ముళ్ళులాగా గుచ్చుకుంటోంది. అతని మాటలు ముళ్ళకంచెని మనసుమీద లాగినట్లు గుండె మండిపోతోంది. ఆమె మొహాన్ని అతను పరిశీలనగా చూస్తూ "ఏంటీ! ఏమాలోచిస్తున్నావు? ఓహో గడ్డం గుచ్చుకుంటోందా? సరళా! నీకు తెలుసో లేదోగానీ నా ఫ్రెండ్స్ అంతా 'ఒరే అందరికీ గడ్డం పెరిగితే అసహ్యంగా వుంటుంది. కానీ నీకు మాత్రం గడ్డం నీ గ్లామర్ని పెంచుతుందిరా' అని తెగ మెచ్చుకుంటార్లే" చెబుతూ ఆమెని విడిచిపెట్టి అద్దంలో చూసుకుంటూ దువ్వెనతో గడ్డాన్ని దువ్వసాగాడు.

సరళ విచిత్రంగా అతన్నే చూడసాగింది.

మరోసారి ఏదో ఫంక్షన్‌కి పిలుచుకువెళ్లి అక్కడెవరో పెద్దావిడ్ని పరిచయం చేసి ఆవిడ ఎదురుగానే-

"చూడు సరళా! ఆంటీకి నలభై ఏళ్ళట. ఆంటీ ఇంకా ఎంత స్మార్ట్‌గా వుందో చూడు. అసలు ఆంటీలో ఉన్న ఆకర్షణంతా ఆవిడ హెయిర్ స్టయిలే. నువ్వూ ఆంటీలాగే జుట్టు ముడి వేసుకుంటే బావుంటుంది."

గట్టిగా అందరికీ వినిపించేలా అనేసరికి అందరూ నవ్వారు. సరళతోపాటు సదరు ఆంటీ కూడా ఏం చెప్పాలో అర్థంకాక నిలువుగుడ్లేసుకుని చూసింది.


ఏరికోరి తనని పెళ్లి చేసుకున్నాడనీ, తన జీవితం ఆనందంగా సాగుతుందనీ అనుకున్నదల్లా సరళ మనసుకి ఇవన్నీ గుర్తొచ్చేకొద్దీ భారంతో క్రుంగిపోయింది. అతనిలో రోజురోజుకీ పెరిగిపోతున్న ఈ ధోరణిని ఏదో ఒక రకంగా నిలువరించాలి. ఏదో ఒక విధంగా ప్రతిఘటించాలి. లేకుంటే ప్రతిరోజూ నరకమే. మానసికంగా తను చిత్రహింసలు పడాలి.

బుగ్గలమీద చెక్కా కట్టిన కన్నీటి చారికల్ని సరళ తుడుచుకుంది.

• • •

ఆ రోజు రాత్రి సుధీర్ చాలా ఆలస్యంగా వచ్చాడు. పడగ్గదిలోంచి ఆమెని పిలిచాడు. సరళ మనసు చిక్కబట్టుకుని టేబుల్ సొరుగు లాగింది.

గదిలోంచి సుధీర్ అసహనంతో అరుస్తున్నాడు. సరళ సొరుగులోని కవరు చేతుల్లోకి తీసుకుంది.



మెల్లగా లోనికెళ్లింది.

ఆమె రాక ఆలస్యమై కోపంతో సుధీర్ ముక్కుపుటా లదురుతున్నాయి.

సరళ ప్రశాంతంగా అతన్ని చూసింది.

"ఇంతసేపు ఏం చేస్తున్నావు?'' విసుగ్గా అని చెయ్యి పట్టుకోబోయాడు. ఆమె చప్పున ఒక అడుగు వెనక్కి వేసింది. సరళకి అప్పుడు అతని చెయ్యి చెయ్యిలా కాక పాడుగాటి చెక్కతో చేసిన బ్రష్‌లా అనిపించింది.

తూలిపడిపోయినవాడల్లా ఆపుకుని సుధీర్ "ఏంటీ... మూడ్ బాగోలేదా?'' సీరియస్‌గా అడిగాడు.

సరళ జవాబివ్వలేదు. సుధీర్ సాలోచనగా చూసి "ఓహో... పొద్దున్న ఏమైనా అన్నానా? చూడు ఏదో తిడుతుంటాను. నాకే గుర్తుండి చావదు. నువ్వు పట్టిం చుకోకూడదు. సరేనా?'' చెబుతుంటే సరళ జవాబివ్వ లేదు.

అతను విచిత్రంగా చూసి గబుక్కున దగ్గరకి లాక్కుని "చెప్పు సరళ నేనేమైనా తప్పు చేసినట్లయితే చెప్పు. కానీ ఇట్లా దూరంగా ఉంచి బాధ పెట్టకు.''

అతను అలా అంటుంటే ఆమె పళ్ళు బిగువున కోపాన్ని దాచుకుని దూరం జరిగింది.

"ప్లీజ్ సరళా! టైం వేస్టు చేయకు. ప్రతిరోజూ నాచేత లెక్చర్లు చెప్పించుకోకు'' చిరాగ్గా అనేసరికి సరళకి కోపం, ఆవేశం ఆగలేదు. ముంచుకొస్తున్న అతన్ని వారించి "ఆగండి" గట్టిగా అరిచింది. సుధీర్ హతశుడై నాడు.

"మీ చేత రోజూ లెక్చర్లు చెప్పించుకోవాలని నేనేమీ అనుకోవడంలేదు. మీరేం చెప్తున్నారో, మీరేం చేస్తు న్నారో మీకేమీ అర్థం కావడంలేదు. ఎంత సర్దుకుపో తున్నా, ఎంత ప్రేమగా మీతో ఉందామనుకున్నా నన్ను ఉండనివ్వడంలేదు. అసలు మీరు టెండూల్కర్‌లా క్రికెట్ ఆటగాడై వుంటే బావుండేదని అననుగాక అనను. లియాండర్ పేస్‌లా టెన్నిస్ ప్లేయర్ అయితే బావుం డునని అనను. బిల్‌గేట్స్‌లా కంప్యూటర్ ఇండస్ట్రీ పెట్టి కోటానుకోట్లు గడిస్తే బావుండునని అనను. ఇండ్ల రామ సుబ్బారెడ్డిలా మానసిక శాస్త్రవేత్త అయి స్త్రీ మనసు లోలోతుల్లోకి వెళ్లి అర్థం చేసుకోవాలని ఆశలేదు. కేవలం మీరెంతో ఇష్టపడతారే, ఎంతో గర్వంగా ఫీలవు తారే ఆ మీసాలు, గడ్డాలు తీసేయండి చాలని నేనంటే మీరెంత హర్టవుతారు? అవి అడ్డంగా ఉన్నాయనీ, ఛండాలంగా గుచ్చుకుంటున్నాయనీ, వాటిని చూస్తుంటే నాకు డోకొస్తోందని అన్నాననుకోండి... మీ మనసుకెంత గాయమవుతుంది? అందుకే ఇవేమీ అనను. మీరెలా ఉన్నారో అలాగే వుంటేనే నాకిష్టం. మిమ్మల్ని మిమ్మల్నిగానే స్వీకరించడమే ఇష్టం'' సీరి యస్‌గా చెప్పి ఒక్క క్షణం ఊపిరి పీల్చుకుని తిరిగి చెప్పసాగింది.

"కానీ రోజురోజుకీ మీరు నా మనసునెంత గాయప రుస్తున్నారో తెలుసా? మీరు మాట్లాడే మాటలకి నా మనసెన్ని ముక్కలు ముక్కలుకింద తెగుతుందో మీక ర్థంకాదు. అందుకే బాగా ఆలోచించి నేనో నిర్ణయాని కొచ్చాను. నేను కాలేజీలో చేరి చదువుకుంటాను. నా కాళ్లమీద నేను నిలబడతాను. అంతదాకా మనమిద్దరం కేవలం ఫ్రెండ్స్! అంతే. ఒకవేళ మీరు నిజంగానే నేనంటే ఇష్టం లేకపోతే, నా వంటి నలుపురంగు సరిగ్గా కనిపించక అప్పుడు తొందరపడి పెళ్లి చేసుకున్నానని ఫీలవుతుంటే ఇదిగోండి ఈ విడాకుల కాగితంమీద సంతకం పెట్టాను. మీకు నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకుని హాయిగా ఉండండి'' అంటూ కాగితాలు చేతిలో పెట్టి "కానీ ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి. ఏ అమ్మాయి కూడా రోజాలా నవ్వలేదు. పక్కింటి ఆవి డలా చీర కట్టలేదు. ఆంటీలా జడ వేసుకోలేదు. షీలాదే విలా డబుల్ ఎమ్మేలు చేయలేదు. ఇన్ని లక్షణాలతో మీకు ఎర్రగా బుర్రగా సిన్మాస్టార్‌లా ఉండే పెళ్లాం కావాలీ అంటే మీరు దాదాపుట ఇరవైమందికి తాళి కట్టాలి. అది కుదిరే పని కాదు. వెధవ్వేషాలు వేస్తే కటక టాల పాలవుతారు జాగ్రత్త.''

సరళ ఆవేశంగా చెబుతుంటే సుధీర్ "సరళా! ప్లీజ్ నేను చెప్పేది...'' ఏదో చెప్పబోతుంటే ఆమె అడ్డు కుంటూ-

"విననుగాక వినను. నా నిర్ణయంలో మార్పులేదు. మీకు నామీద ప్రేమ నిజంగా వుంటే నాలుగేళ్ళ తరు వాత కలుద్దాం'' అంటూ ముందే సర్ది పెట్టిన అతని సూట్‌కేసులు హాల్లో తెచ్చి పెట్టింది.

సుధీర్‌కి అర్థం కాక చూసాడు. ఇంతలో ఇంటి ముందు కారు ఆగిన చప్పుడు.

"మీకు మా డాడీ ఆఫీసులోనే జాబ్ వుంటుంది. మీకోసం మెన్స్ హాస్టల్‌లో రూం ఏర్పాటు చేసాను. జాబ్ చేస్తూ మీరూ పై చదువులు కంప్లీట్ చేయండి'' సరళ చెప్తుండగా కారు డ్రైవర్ లోనికొచ్చి సుధీర్ తాలూకు సామాన్లని కారులో పెట్టాడు.


సుధీర్ పాలిపోయిన మొహంతో కారు ఎక్కాడు.


పార్వతమ్మ వరండాలో ఇంకా అక్కడే అలాగే నిర్ఘాం తపోయి చూస్తూ నిలబడి వుంది. ఏదో అద్భుతాన్ని చూసినట్లు ఆనందంతో వెలిగిపోతోంది ఆవిడ మొహం.

ఆమెకి బాగా అర్థమయింది. నాలుగు దశాబ్దాల క్రిందట తను తన జీవితంలో ఇదే నిర్ణయాన్ని తీసుకో కపోవడంచేత జీవితంలో నాలుగు పదుల సంవత్స రాలు కేవలం హీనంగా, దీనంగా, దారుణంగా దొర్లిపో యాయి. నలభై వసంతాలుగా విరాజిల్లాల్సిన జీవితం ఎక్కడ తప్పిదం చేసిందో అర్థమైన ఆమె హృదయం ఉప్పొంగి మనవరా లిని మనసారా గాఢంగా కౌగలించు కుని ఆనందభా ష్పాలు రాల్చింది.

కారు బయలుదేరు తుండగా సుధీర్ తొలిసారిగా కళ్ళు తెరుచుకుని మరీ వాళ్లిద్దర్నీ చూసాడు! ★

## కవర్ల కథ!





1839 సం. పూర్వం కవర్లు వాడకంలో లే
ఆ రోజుల్లో చతురస్రాకారం, లేదా
దీర్ఘచతురస్రాకారంలో గల కాగితం మీద
విషయం రాసి దాన్ని మడచి పైన అడ్రస్ ర
పంపేవారు. అంటే అచ్చంగా ఈనాడు మన
ఇన్‌లాండ్ లెటర్లు వాడుతున్న మాదిరిగాన
మాట!
1873 సం. జూలై ఒకటవ తేదీ నుండే
ఈనాడు మనకు పోస్టాఫీసుల్లో దొరుకుతు
ఎంబాస్ ఎన్వలప్ లు ప్రవేశపెట్టారు. అదీ
కథ.

## ఉల్టి చాల్!

రమౌలీ ప్రాంతంలో పెళ్లికొడుకు ఊరేగిం
వెళ్లే ముందు ఇంట్లోంచి గుర్రం మీద
బయలుదేరుతాడు. అప్పుడు తమ ఆచారం
ప్రకారం ఇంటివైపే ముఖం పెట్టి వెనక్కి వె
నడిచి రావాలి. ముందువైపు చూడడం అరి
ఓ వరుకు ఈ ఆచారాన్ని పాటించే ఒక
సందర్భంలో కాలికి ఇటుక అడ్డం తగలడం
పడిపోయాడు. మూడు చోట్ల గాయం
అవడంతో పెళ్లి మంటపానికి కాదు దవాఖా
పరుగెత్తాల్సి వచ్చింది మరి.

- వె

